22-07-2016

Press Clippings of raid at M/s. Sharada Beverages, Hyderabad

# వాటర్ ప్లాంట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

మల్లాపూర్, జూలై 21 : ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్‌పై బి.ఐ.ఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారులు దాడి చేశారు. మల్లాపూర్ పరిధిలోని గోకుల్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న శారదా బేవరేజెస్ మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ హెడ్ ఎంవి.ఎస్‌డి



వాటర్ ప్లాంట్‌లో తనిఖీలు చేపడుతున్న బి.ఐ.ఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌లు సకురాం గగులోతు, వేద్ ప్రకాష్‌లు శారదా బేవరేజెస్ వాటర్ ప్లాంట్‌ను ఆధీనంలోకి తీసుకుని తనిఖీలు చేపట్టారు. కింగ్‌వే బాటిల్స్ పేరు మీద సరఫరా చేస్తున్న బాటిల్స్‌పై ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాచ్ నంబర్ ఉండాలి. బ్యాచ్ నంబర్ లేకుండా వాటర్ ప్లాంట్ నడపడమే కాకుండా ప్లాంట్‌కు సంబంధించిన ట్రేడ్‌మార్క్ లైసెన్స్, ఫుడ్ సెఫ్టీ స్టాండెడ్ అతారిటీ లైసెన్స్ లేవని అధికారులు 90వేలు విలువ చేసే 1లీటర్ బాటిల్స్ 198కాటన్లు, 2, లీటర్ల బాటిల్స్ 90 కాటన్‌లు లేబుల్స్ స్వాధీనం చేసుకుని వాటర్ ప్లాంట్ యజమాని నాగరాజ్‌పై సెక్షన్ 33 ఆఫ్ బి.ఐ.ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లైసెన్స్ లేకుండా నడిపిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని ఎన్‌ఫోసిస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

Telugu News Daily 'NAMASTE TELANGANA'

Telugu News Daily 'SAKSHI' 22-07-2016

# అక్రమ వాటర్ ప్లాంట్ సీజ్

Press clipping of raid at M/s. Sharada Beverages Hyderabad



ప్లాంట్‌లో వాటర్ బాటిళ్లను పరిశీలిస్తున్న అధికారులు

నాచారం: అక్రమంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారి సకురాం గుగులోత్ తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గోకుల్‌నగర్ కాలనీలో నాగరాజు అనే వ్యక్తి శారద బేవరేజెస్ పేరుతో గత మూడేళ్లుగా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. అక్రమంగా వాటర్ ప్లాంట్‌ను నిర్వహించడమే కాకుండా ఒక లీటర్, రెండు లీటర్ల బాటిళ్లను 'కింగ్స్ వే' పేరుతో జంటనగరాల్లో పెద్ద ఎత్తున విక్రయిస్తున్నాడు. అంతే కాకుండా ఐఎస్ఐ అనుమతులు ఉన్నట్లు ముద్రించి ప్రజలను మోసం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్లాంట్‌పై దాడి చేసి సుమారు రూ.90 వేల విలువైన వాటర్ బాటిళ్లు సీజ్ చేశారు. బావుల నుంచి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సేకరించి ఫిల్టర్ చేసి అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఈ మేరకు వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ వేద్ ప్రకాష్, సిబ్బంది ఎంవీ సుబ్బన్న, వై.రామ మోహన్‌రావు, మోహన్‌రాజు పాల్గొన్నారు.

మీ ఆత్మీయులకు
ఒక మధుర
జ్ఞాపకాన్ని
అందివ్వండి.
15%
000 Extn. 6235